This question paper consists of 32 questions and 8 printed pages.

Roll No. | | | | | | | | | | | | |        Code No. 44/S/A/T

# TELUGU

## తెలుగు
## (205)

Day and Date of Examination ____________________

Signature of Invigilators 1. ____________________

2. ____________________

సూచనలు :

1 అభ్యర్థి తన రోల్ నంబరు ప్రశ్నాపత్రంలోని తొలి పుటపై వేయాలి.

2 ప్రశ్నపత్రంలోని మొత్తం పుటల సంఖ్య, ప్రశ్నపత్రం తొలిపుట పై భాగంలో పుటల సంఖ్యతో సరిపోయిందో లేదో సరిచూచుకోవాలి. ప్రశ్నలు వరుస క్రమంలో ఉన్నది, లేనిది కూడ సరిచూచుకొనవలెను.

3 సంక్షిప్త **(ఆబ్జెక్టివ్)** ప్రశ్నలలో ప్రతి ప్రశ్నకు **A, B, C, D** అనే నాలుగు జవాబులున్నాయి.

సరైన సమాధానం గుర్తించి, మీకిచ్చిన సమాధాన పత్రంలోనే రాయాలి.

4 సంక్షిప్త **(ఆబ్జెక్టివ్)** ప్రశ్నలకు వేరుగా సమయాన్ని కేటాయించలేదు. అన్ని ప్రశ్నలకు నిర్ణీత గడువు లోపల జవాబులు వ్రాయాలి.

5 సమాధానాల పుస్తకంలో ఎటువంటి గుర్తులు, సంజ్ఞలు, రోలు నంబరు వేయరాదు. దీన్ని అతిక్రమించిన వాళ్లు అనర్హులుగా గుర్తింపబడతారు.

6 ప్రశ్నపత్రం యొక్క కోడ్ నెం. **Code No. 44/S/A/T** సమాధాన పత్రం మీద రాయాలి.

# TELUGU

# తెలుగు

# (205)

సమయం : 3 గంటలు గరిష్ఠ మార్కులు: 100

గమనిక :

1. అన్ని ప్రశ్నలకు జవాబులు రాయండి.
2. ప్రతి ప్రశ్నకు మార్కులు సూచింపబడ్డాయి.
3. నిర్దేశిత సమయంలోనే జవాబులు వ్రాయాలి.

బహుళైచ్ఛిక ప్రశ్నలు (MCQ) : వీటి సమాధానాలు మీ జవాబుపత్రంలో గుర్తించండి. **10 x 1 = 10 మా.**

**1.** రసజ్ఞత లేని చదువు ఎటువంటిది ?

(A) ఉపయోగకారి (B) నిరర్థకం

(C) నాణ్యమైనది (D) నిశ్చలం

**2.** రాత వల్ల భాషకు సమకూరేది ఏది ?

(A) అందం (B) స్థిరత్వం

(C) అస్థిరత (D) క్రమత

**3.** దేశ భక్తి గేయం రాసింది ఎవరు ?

(A) గురజాడ (B) రాయప్రోలు

(C) దాశరథి (D) జాషువా

4. "రఘుపతి రాఘవ రాజారాం" ఎవరికి ఇష్టమైనది ?

(A) గాంధీ (B) నెహ్రూ

(C) పటేల్ (D) రవీంద్రుడు

5. ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ 37 వ వార్షిక సమావేశం ఎక్కడ జరిగింది ?

(A) పూనా (B) హైదరాబాదు

(C) నాగపూర్ (D) భోపాల్

6. కృష్ణుడు ఎవరికి కబుర్లు చెప్తున్నాడు ?

(A) తల్లికి (B) తండ్రికి

(C) చెల్లికి (D) మిత్రుడికి

7. నిజాం నవాబుకు వ్యతిరేకంగా పోరాడిన కవి ఎవరు ?

(A) అల్లూరి (B) అచ్చమాంబ

(C) దాశరథి (D) జాషువా

8. కృష్ణా తీరంలో ఉన్న క్షేత్రం ఏది ?

(A) కాశీ (B) మహానంది

(C) వేములవాడ (D) అమరావతి

9. జాషువా కవికి ఉన్న బిరుదు ఏది ?

(A) విశ్వకవి (B) కవి కోకిల

(C) కవి సామ్రాట్ (D) భక్త కవి

10. దుర్గాబాయి జన్మ స్థలం ఏది ?

(A) కాకినాడ (B) చెన్నపట్నం

(C) రాజమండ్రి (D) విజయవాడ

11. విద్య గొప్పదనం వివరించండి. 5

లేదా

గురజాడ చెప్పిన దేశ భక్తిని తెల్పండి.

12. పర్యావరణ కాలుష్య నివారణ చర్యలు సూచించండి. 5

లేదా

జాషువా వర్ణించిన బాపూజీ గురించి రాయండి.

13. తాళ్లపాక తిమ్మక్క రచనల గురించి రాయండి. 4

లేదా

గరుత్మంతుడి మాతృభక్తిని తెల్పండి.

14. ప్రహ్లాదుడిని గురించి రాయండి. 4

లేదా

సమాచార రంగ ప్రాధాన్యం తెల్పండి.

15. పార్వతిని అలంకరించిన విధం రాయండి. 4

లేదా

విజయ నగర రాజుల పాలనా విధానం తెల్పండి.

16. కింది వాటిల్లో ఆరింటికి జవాబులు వ్రాయండి. 6 x 3 = 18

అ. కొంగ చేసిన దొంగ తపస్సు

ఆ. భిన్నత్వంలో ఏకత్వం

ఇ. రాయప్రోలు బోధించిన దేశ భక్తి

ఈ. రాత ఆవశ్యకత ఏమి ?

ఉ. సుపర్ణుడు అమృతం సాధించిన విధం ఏది ?

ఊ. సీతా స్వయంవర ఘట్టం

ఎ. శాస్త్ర దృష్టి అవసరం

ఏ. తెలుగు భాష ఔన్నత్యం

ఐ. సాహిత్య కళ ప్రాధాన్యం

ఒ. గిరిజనుల జీవన విధానాలు

17. కింది పద్యాల్లో ఒక దానికి ప్రతి పదార్థం, తాత్పర్యం రాయండి. **5**

(A) విద్య నిగూఢ గుప్తమగు విత్తము రూపము పూరుషాళికిన్
విద్య యశస్సు, భోగ కరి, విద్య గురుండు, విదేశ బంధుడున్
విద్య విశిష్ట దైవతము, విద్యకు సాటి ధనంబు లేదిలన్
విద్య నృపాల పూజితము, విద్య నెరుంగని వాడు మర్త్యుడే !

**లేదా**

(B) పుత్రుల్ నేర్చిన నేర్వకున్న జనకుల్ పోషింతు రెల్లప్పుడున్
మిత్ర త్వంబున బుద్ధి  సెప్పి దురితోన్మేషంబు వారింతురే
శత్రుత్వంబు దలంప రెట్టి యెడ నా సౌజన్య రత్నాకరున్
బుత్రున్ లోక పవిత్రు దండ్రి నె లుగుం బొందింప నెట్లోర్చెనో !

18. చెన్న పట్నం వసతి గృహంలో పార్వతీశం పాట్లు ఏవి ? **5**

**లేదా**

విదేశీ యానానికి పార్వతీశం ఎలా సిద్ధపడ్డాడు ?

19. చెన్నపట్నంలో పార్వతీశం కొన్న వస్తువుల వివరాలు **4**

**లేదా**

నిడదవోలు స్టేషనులో టిక్కెట్టు కొన్న విధానం తెల్పండి.

20. కింది వాటిల్లో రెంటికి జవాబులు రాయండి. **2 x 3 = 6**

(A) ఇంగ్లండు ప్రయాణంలో తీసికోవాల్సిన జాగ్రత్తల గురించి పెద్ద మనిషి పార్వతీశానికి చెప్పిన అంశాలు

(B) మొగలి తుర్రు గ్రామంలో పార్వతీషం

(C) మార్సెల్స్‌లో థామస్ కుక్ సంస్థ పార్వతీశానికి తోడ్పడిన విధానం ఏది ?

**21.** కింది అంశాల్లో ఒక దానికి 10 వాక్యాల్లో జవాబు రాయండి. **3**

(A) గ్రామాభివృద్ధికి కలెక్టరు సాయం కోరుతూ రాసే అర్జీ

(B) సమాజ సేవ ఆవశ్యకత

(C) స్వయం ఉపాధి సాయం కోరుతూ అధికారికి వినతి పత్రం

**22.** కింది పద్యానికి భావం రాయండి. **3**

(A) గంగి గోవు పాలు గరిటెడైనను చాలు
కడివెడైననేమి ఖరము పాలు
భక్తి గలుగు కూడు పట్టెడైనను చాలు
విశ్వదాభిరామ వినుర వేమ

**లేదా**

(B) కింది వచనం చదివి దాని కిందున్న ప్రశ్నలకు జవాబులు రాయండి.

చిలకమర్తి గయోపాఖ్యానం నాటకం రాశాడు. పౌరాణిక నాటకాల్లో దీనికి మంచి పేరుంది. గయుడ్ని రక్షించడానికి అర్జునుడు, ఆతనిని శిక్షించడానికి కృష్ణుడు ప్రతిన బూనారు. చివరికి కృష్ణార్జునులు రాజీ పడి యుద్ధం మానారు.

**ప్రశ్నలుః**

(A) చిలకమర్తి రాసిన పౌరాణిక నాటకం ఏది ?

(B) గయుడ్ని శిక్షించాలని తలంచింది ఎవరు ?

(C) కృష్ణార్జునుల వైరానికి కారణం ఏమిటి ?

**23.** కింది పదాల్లో రెండింటికి అర్థాలు వివరించి, సొంత వాక్యాల్లో ప్రయోగించండి. **2 x 2 = 4**

అ) కాళ్లా వేళ్లా పడు   ఆ) తెల్లబోవు

ఇ) ఉట్టి పడు   ఈ) బీజం నాటు

**లేదా**

(B) కింది పదాల్లో రెంటిని ఉదాహరణలతో వివరించండి.

అ) ఆగమం   ఆ) భూత కాలం

ఇ) సమాసం   ఈ) ప్రథమా విభక్తి

24. "రూపకం" లేక యమకం అలంకారాన్ని వివరించండి. 2

25. ఎ) ఆటవెలది పద్యం లక్షణాలు తెల్పండి. 3

**లేదా**

బి) "తిప్పలు దీర్ప బుట్టిన యతిర్షభుడంచు నుతించె దేశముల్"

పై పద్య పాదానికి గణాలు గుర్తించి, అది ఏ పద్య పాదమో రాయండి.

26. కింది వాటిల్లో రెండు సమాసాలు వివరించండి. 2

(A) విద్యా ధనం (B) కేశ పాశం

(C) భారత దేశం (D) రెండు కోళ్లు

27. కింది పదాల్లో రెంటికి సంధి విశేషాలు తెల్పండి. 2

A. అ) వాఙ్మయం ఆ) ప్రశ్నోత్తరాలు

ఇ) కవీంద్రుడు ఈ) చింతాకు

**లేదా**

B. దుర్గాబాయి సమాజ సేవ చేసింది. ఆమె ఎంతో ధైర్యం చూపేది.

పై వాక్యాల్లోని భాషా భాగాలు గుర్తించండి.

28. కింది వాటిల్లో ఒక దానికి వ్యుత్పత్తి, అర్థం రాయండి. 1

అ) పంకజము ఆ) నందనుడు

ఇ) ధనదుడు ఈ) అంబుధి

29. కింది పదాలకు ప్రకృతి - వికృతులు రాయండి. 2

అ) అంబ ఆ) ఆశ్చర్యం

ఇ) బత్తి ఈ) స్నేహం

**30.** కింది వాటిల్లో రెంటికి నానార్థాలు రాయండి. **2**

(A) అ) పాలు ఆ) కోటి

ఇ) మిత్రుడు ఈ) అండజము

**లేదా**

కింది వాటిల్లో రెండికి పర్యాయ పదాలు రాయండి.

(B) అ) సముద్రం ఆ) వైరం

ఇ) స్రవంతి ఈ) పుత్రుడు

**31.** మీ పాఠ్య భాగం ఆధారంగా కింది ఖాళీలు పూరించండి. **3**

అ) పర్యావరణం అనగా__________

అ) గిరిజనుల వేషధారణలో ఒక __________ ఉంది.

ఇ) నేత్రము, శ్రోత్రము _________ ఇంద్రియములు

**32.** కింది పదాలను నిఘంటు క్రమంలో అమర్చి, అర్థాలు రాయండి. **3**

అ. సుమతి ఆ. ఇమ్ముగ

ఇ. వేము ఈ. కల్ల

ఉ. అంబుధి ఊ. ధర